

కలాం ఫొటో వద్ద నివాళులర్పిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్, బీఆర్ఎస్ శ్రేణులు

విజ్ఞాన గని ఏపీజే అబ్దుల్ కలాం

బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, అక్టోబర్ 15: మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విజ్ఞాన గని అని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. మంగళవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ అధ్యక్షతన కలాం జయంతి కార్యక్రమానికి వినయ్‌భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని, ఆయన కీర్తి అజరామరం అని కొనియాడారు. కలాం సేవలు ఈ దేశం మరువదన్నారు. ఆయన జీవితం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నయీముద్దీన్, రవీందర్‌రావు, జానకీరాములు, రామ్మూర్తి, మాల కుమ్మరి పరశురాములు, రఘు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గాయకుడు వరంగల్ శ్రీనివాస్

17న 'నూరేండ్ల నా ఊరు' పాటకు గాయకుల ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15: పల్లె చరిత్ర, మానవ జీవన విధానం, సంస్కృతీ సంప్రదాయాలు, మానవీయ విలువలను భావితరాలకు అందించాలని 'నూరేండ్ల నా ఊరు' 243 చరణాల గేయ కావ్యాన్ని రచించగా, పాడించేందుకు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాల నుంచి 243 మంది గాయనీ గాయకులను ఎంపిక చేయనున్నట్లు కవి, రచయిత, సంగీత దర్శకుడు వరంగల్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈనెల 17న కేయూ రోడ్‌లోని శారద ఫంక్షన్ హాల్‌లో ఎంపికలు ఉంటాయని పేర్కొన్నారు. కళాకారులు గిద్దె రాంనర్సయ్య, జూపాక శివ, బండ వెంకన్న, తాళ్ల సునీల్, గట్టగళ్ల సంజీవ, గుడూరు మహేశ్, గౌరారపు యుగేంధర్, మునికుంట్ల ఐలేశ్, ఈశ్వర్‌ప్రసాద్, పులుకుర్తి రాజేందర్, వరికోల రాజేందర్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- కలెక్టర్ పీ ప్రావీణ్య

హనుమకొండ, అక్టోబర్15: జిల్లాలో పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో సీసీఐ, వ్యవసాయ, మార్కెటింగ్, తూనికలు, కొలతలు, పోలీస్, రవాణా శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల మూడో వారం నుంచి పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలన్నారు. సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని, తేమ శాతం లేకుండా ఆరబెట్టిన పత్తిని తీసుకురావాలని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. పత్తి కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డి, వ్యవసాయ శాఖ జేడీ రవీందర్‌సింగ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, సీసీఐ వరంగల్ మేనేజర్ జితేందర్, ఎంవీఐ వేణుగోపాల్, అధికారులు పాల్గొన్నారు.

పరకాల: రాజీపేట శివారులోని ప్రభుత్వ భూమి వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రావీణ్య

మరమ్మతుల్లో వేగం పెంచాలి

ఆత్మకూరు: అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, టాయిలెట్స్ మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. తాగునీరు టాయిలెట్స్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిశీలించిన కలెక్టర్

పరకాల: మున్సిపాలిటీ విలీన గ్రామమైన రాజీపేట శివారులోని ప్రభుత్వ భూమిని కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. నియోజకవర్గానికి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైందని, భవన నిర్మాణానికి ఇక్కడి 19.34 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు తెలిపారు. త్వరలోనే జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నిర్మాణ పనులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పశు వైద్యశాలను తనిఖీ చేశారు. ఆర్‌అండ్‌బీ ఈఈ సురేశ్ బాబు, మున్సిపల్ కమిషనర్ నర్సింహ పాల్గొన్నారు.

రేపు జేఎన్ఎస్‌లో సాఫ్ట్‌బాల్ ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15: హనుమకొండ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్‌జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఎంపికలు ఈనెల 17న హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్‌లో) ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్లు సెక్రటరీ తాటేటి రాజేందర్ తెలిపారు. ఇందులో ఎంపికైన గర్ల్స్ ఈనెల 18 నుంచి 20 వరకు వరంగల్ జిల్లా ఎనుమాముల ఇన్ఫాంట్ జీసస్ హైస్కూల్‌లో జరిగే 11వ తెలంగాణ స్టేట్ సబ్‌జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్‌షిప్ ఫర్ గర్ల్స్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. 1-1-2010 లోపు జన్మించిన వారు సొంత కిట్లతో హాజరుకావాలని సూచించారు. ఇతర వివరాలకు సాఫ్ట్‌బాల్ కోచ్ పీ వినయ్‌కుమార్ 9849414649, సుమలత 9849736854 నంబర్లలో సంప్రదించాలన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

జాయింట్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి

ఎల్కతుర్తి, అక్టోబర్ 15: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి సూచించారు. ఎల్కతుర్తి మార్కెట్ యార్డులో మంగళవారం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జేసీ మాట్లాడుతూ రైతులు ధాన్యం విక్రయించిన రెండు రోజుల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమవుతాయన్నారు. తేమ 17 శాతం ఉండేలా చూసుకొని, నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు సూచించారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2,320, సాధారణ రకానికి రూ. 2,300 మద్దతు ధరతో కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. సన్నరకా నికి రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆర్డీవో నాగపద్మజ, డీఎస్వో ఉమారాణి, తహసీల్దార్ జగత్‌సింగ్, ఏవో రాజుకుమార్, ఏపీఎం రవీందర్, నాయకులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, గోలి రాజేశ్వర్‌రావు, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, రమేశ్, వెంకటేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జేసీ వెంకట్‌రెడ్డి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, అక్టోబర్ 15: హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్ డీఈ జీ సాంబరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు పోస్టల్‌కాలనీ, శాంతి నగర్, సుబేదారి, శాయంపేట సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లోటస్‌కాలనీ, మైత్రివనం కాలనీ, విల్లాస్ ఏరియాల్లో విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

హనుమకొండ, అక్టోబర్ 15: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ విద్య, జ్ఞానం, వికాసం పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రావీణ్య ఆవిష్కరించారు. వేదిక జిల్లా అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం, చెకుముకి సంబరాలు-2024 రాష్ట్ర బాధ్యులు, నిట్ విశ్రాంతి ఆచార్యులు కే లక్ష్మారెడ్డి, జాతీయ అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు, విద్యా విభాగం కన్వీనర్ పాల కుమార్‌స్వామి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జేవీవీ సెక్రటరీ డాక్టర్ శ్యామలా శశిధర్‌రెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

పాలిటికల్ సైన్స్ నేషనల్ సెమినార్‌కు శంకర్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15: రాజస్థాన్ రాష్ట్రం బికనీర్‌లోని మహారాజా గంగాసింగ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 18, 19 తేదీల్లో జరిగే 61వ ఆలిండియా పొలిటికల్ సైన్స్ అంతర్జాతీయ సెమినార్‌కు పరిశోధక విద్యార్థి అంకిళ్ల శంకర్ ఎంపికయ్యారు. పంచాయతీరాజ్ చట్టం అమలులో భాగంగా స్థానికసంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం అనే అంశం మీద పేపర్ ప్రజెంటేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్‌ను పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్, ప్రొఫెసర్ దినేశ్‌కుమార్, రామచంద్రం, బీవోఎస్ కృష్ణ, కాంట్రాక్టు లెక్చరర్ సత్యనారాయణ, పార్ట్‌టైం లెక్చరర్ నాగరాజ్ అభినందించారు.

కేయూ దూర విద్య ప్రవేశాల గడువు 30 వరకు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15: కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్య డిగ్రీ, పీజీ, డిప్లొమా, సర్టిఫికెట్, ఓరియంటేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 30 వరకు గడువు పొడిగించిన ట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థు లు సర్టిఫికెట్లు, ఫొటో జతచేసి కోర్సు రుసుం ఆన్‌లైన్‌లో గానీ, కేంద్రం ఎస్‌బీఐ ఎక్స్‌టెన్షన్ కౌంటర్ నుంచి చలానా ద్వారా గానీ చెల్లించవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం 0870-24611480,2461490 ఫోన్ నంబర్లలో సంప్రదించా లని సూచించారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నాం

బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర

వరంగల్,అక్టోబర్ 15: వరంగల్ రామన్నపేట ప్రాంతంలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అందిస్తున్నామని బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర తెలిపారు. రెండు రోజుల క్రితం రామన్నపేటకు చెందిన కొంతమంది సీపీఎం ఆధ్వర్యంలో కార్పొరేషన్ ఎదుట ఆందోళన చేసి కలుషిత తాగునీరు సరఫరా అవుతుందని కమిషనర్‌కు ఫిర్యా దు చేశారని, దీనిపై వెంటనే స్పందించి శాంపిల్స్ సేకరించామన్నారు. ఫిర్యాదు చేసిన వారు వారం రోజుల కిత్రం నీటిని తీసుకవచ్చి కమిషనర్‌కు చూపించామని స్వయంగా అంగీకరించారని తెలిపారు.

యువకుడిని కాపాడిన పోలీసులు

మడికొండ, అక్టోబర్ 15: కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన యువకుడు ఆత్మ హత్య చేసుకునేందుకు యత్నించగా మడికొండ పోలీసులు కాపాడారు. ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ తెపిన వివరాల ప్రకారం.. దుగ్గొండి మండలం మదనపల్లికి చెందిన రాసమల్ల రమేశ్ హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ దసరా పండుగకు ఇంటికి వచ్చాడు. ఇంట్లో గొడవపడి మనస్తాపం చెంది బుధవారం సూసైడ్ నోటు రాసి వాట్సాప్ ద్వారా కుటుంబసభ్యులకు చనిపోతున్నానని సమాచారం ఇచ్చాడు. అనంతరం మడికొండ శివారులోని అయోధ్యపురం రైల్వేగేటు వద్ద రైల్వేట్రాక్ మీద వెళ్తుండగా స్థానికులు డయల్ 100కు ఇచ్చిన సమాచారం మేరకు బ్లూ కోల్ట్స్ హెడ్ కానిస్టేబుల్ రామనాథం, శ్రీనివాసులు అతడిని కాపాడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ ఇన్‌స్పెక్టర్ కిషన్ కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

20న జేఎన్ఎస్‌లో ఖోఖో ఎంపికలు

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15: ఈనెల 20న హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా జూనియర్ బాలబాలికల ఖోఖో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట శ్యాంప్రసాద్ తెలిపారు. క్రీడాకారులు 22.11.2006 తర్వాత జన్మించి ఉండాలని, ఇతర వివరాలకు 984 9210746 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు 28 నుంచి 31వ తేదీ వరకు మహబూబ్ నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

కాజీపేట, అక్టోబర్ 15: కాజీపేట రైల్వే స్టేషన్‌లో పోలీసులు, యాంటీ డ్రగ్ సిబ్బంది మంగళవారం రాత్రి ప్రయాణికుల బ్యాగులను డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. అనుమానిత వ్యక్తుల నుంచి సమాచారం సేకరించారు. రైల్వే స్టేషన్‌లో హాకర్లు, రైల్వే కార్మికులు, ప్రయాణికులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ కనిపించినా, విక్రయించినా 8712584473 నంబర్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ టీం సీఐ సురేష్, ఆర్ఐ శివ కేశవులు, ఎస్సై లు, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

తుదిశ్వాస విడిచిన కానిస్టేబుల్

నల్లబెల్లి, అక్టోబర్ 15: చికిత్స పొందుతూ కానిస్టేబుల్ మృతి చెందినట్లు ఎస్సై ప్రశాంత్‌బాబు తెలిపారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తికి చెందిన కానిస్టేబుల్ ధరణి ఈ నెల 12న రాత్రి పోలీస్ హెడ్‌క్వార్టర్ గదిలో నిద్రించింది. ఈ క్రమంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నిప్పంటుకుంది. 70 శాతం గాలిన ఆమెను తోటి సిబ్బంది వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

'మతవిద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ'

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15: కేంద్రంలో కుర్చీ కోసం బీజేపీ సర్కారు మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని ఎమ్మెల్సీ అమీర్‌అలీఖాన్ మండిపడ్డారు. మంగళవారం హనుమకొండ రాయపురలోని జక్రియ ఫంక్షన్ హాల్‌లో ముస్లింల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు 3 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూపాషా, జమాలషరీఫ్, రజామాలిక్, ముస్తఫా, రాజ్‌మహ్మద్, సిరాజ్ అహ్మద్, నయీముద్దీన్, నస్రీన్‌వాహిది, ఇస్తాయిల్ షంషి, అహ్మద్ పాల్గొన్నారు.

ఎల్లాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

హసన్‌పర్తి, అక్టోబర్ 15: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలోని మెడికల్ ఆఫీసర్ మహేందర్ ఆధ్వర్యంలో గ్రేటర్ 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్‌లో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 65 మందికి డెంగ్యూ, మలేరియా, వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. జలుబు, జ్వరం ఉన్న వారికి మందులు ఇచ్చారు. వైద్యులు సురేశ్, రత్తమ్మ, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాజీపేట, అక్టోబర్ 15: రహిమత్‌నగర్‌లోని సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో 2005-06 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన 60 మంది విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు.

సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

నిజాయితీగా ప్రజలకు సేవలందించాలి

- ఫిర్యాదులపై తక్షణం స్పందించాలి
- అలసత్వం వహిస్తే సహించేబి లేదు
- సీపీ అంబర్ కిషోర్ ఝా

దామెర, అక్టోబర్ 15: పోలీస్‌స్టేషన్లకు వచ్చే బాధితులకు నిజాయితీగా సేవలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా అన్నారు. మంగళవారం దామెర పోలీస్ స్టేషన్‌ను సీపీ తనిఖీ చేశారు. సిబ్బంది పోలీస్ కిట్లు, స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించారు. పెండింగ్‌లో తీవ్రమైన నేరాల సీడీ ఫైల్స్, స్థిరాస్తి చోరీలు, ఐటీ కేసుల స్థితిగతుల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్‌స్టేన్‌కు వచ్చే వారి బాధలను సిబ్బంది సవ్యంగా వినాలని, వారు ఇచ్చే ఫిర్యాదుల విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల దర్యాప్తు విషయంలో ఎలాంటి అలసత్వం వహించినా సహించేది లేదని, నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటి నీటిని పోశారు. కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు సూచనలు చేస్తున్న సీపీ

పోలీసు సిబ్బంది సమస్యలపై ప్రత్యేక దృష్టి

సుబేదారి: పోలీసు సిబ్బంది సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారం కోసం ప్రత్యేక విభాగం కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు సీపీ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. ఏఎస్సై జ్యోతి ప్రియాంకను నోడల్ అధికారిగా నియమించినట్లు పేర్కొన్నారు. నోడల్ అధికారి 9948685494 సెల్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, సమస్యలపై తనను కలువడానికి ప్రతి శనివారం పోలీసు కమిషనరేట్‌కు రావచ్చని, అందుకు స్టేషన్ అధికారులు అనుమతి ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

పెద్ద సైజ్ చేప పిల్లలనే వదలాలి

- ప్రభుత్వ విధానాలతో సంఘాల మనుగడ ప్రశ్నార్థకం
- మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బుస్స మల్లేశం

హనుమకొండ సబర్బన్, అక్టోబర్ 15: ఆలస్యమైనందున పెద్ద సైజు చేప పిల్లలనే చెరువుల్లో వదలాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు బుస్స మల్లేశం, కొప్పూరు సోమయ్య అన్నారు. ములుగు రోడ్డులోని సంఘం కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉందన్నారు. గతంలో మాదిరిగానే ఉచితంగా చేప పిల్లలను చెరువుల్లో వదలాలన్నారు. ఏటా జూలై, ఆగస్టు నెలల్లో వదలాల్సి చేపలు అక్టోబర్ వరకు కూడా వదలకపోవడం సరికాదన్నారు. ఆలస్యమైనందున చిన్న సైజు చేపలు కాకుండా పెద్ద వాటినే వదలాలని కోరారు. కొన్ని మత్స్య సంఘాల పదవీ కాలం ముగిసి ఐదు నెలలు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికలు నిర్వహించడం లేదని, దీని వల్ల సంఘాలకు నష్టం జరుగుతుందన్నారు. దీనిపై సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జిల్లాల అధ్యక్షుల నుంచే ఎన్నుకునేలా చూడాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న జిల్లా మత్స్యభవన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. డైరెక్టర్లు పెండ్యాల జగదీశ్, సత్యనారాయణ, సదానందం, పిట్టల సుధాకర్, రాంబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు

కొత్త టీచర్లకు పోస్టింగ్

- రాత్రి వరకు కొనసాగిన కౌన్సెలింగ్
- నేడు పాఠశాలల్లో జాయిన్ కావాలి: డీఈవో

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 15: కొత్త ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ వాయిదా అనంతరం రాత్రి వరకు కొనసాగింది. హనుమకొండ జిల్లావ్యాప్తంగా నియామక పత్రాలు అందుకున్న 169 మంది కొత్త టీచర్లు మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లో జరగాల్సిన కౌన్సెలింగ్ ప్రక్రియకు హాజరయ్యారు. కొన్ని సాంకేతిక కారణాలతో వాయిదా వేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. తిరిగి మధ్యాహ్నం నుంచి కౌన్సెలింగ్ నిర్వహించాలని కమిషనర్ ఆదేశించడంతో ఆగమేఘాల మీద కౌన్సెలింగ్ ప్రక్రియను షురూ చేశారు. కౌన్సెలింగ్‌కు వచ్చిన నూతన టీచర్లకు వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. నేలపైనే కూర్చోవడం విశేషం. 169 మంది కొత్త టీచర్లు వారికి కేటాయించిన పాఠశాలల్లో బుధవారం విధులకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖాధికారి డీఈవో డీ వాసంతి ఆదేశాలు జారీ చేశారు.

కౌన్సెలింగ్ కోసం వచ్చి కింద కూర్చున్న కొత్త టీచర్లు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★PHARMACY BOYS (మందుల షాపు), OT BOYS (ఆపరేషన్ థియేటర్), SUPERVISIORS (Administrators) & LAB TECHNICIANS కావలెను. సంప్ర : గార్డియన్ హాస్పిటల్, వరంగల్. 2 to 4 PM.
NTW-0436

LOST OF PASSPORT
★I MOHAMMED AMEENUDDIN S/o MOHAMMED MOINUDDIN, I have lost my PASSPORT No. A4762484, while shifting my house from Reddy colony to Kumarpally on 14-06-2024 if any one see my passport please inform R/o. H.No. 4-4-58, Kumarpally, hanamkonda, 506001.,Telangana.
NTW-000

CHANGE OF NAME
I, ABDUL MASOOD S/o ABDUL HUSSAIN Residing at H.No. 15-2-368/1, Rangampet, Hanumakonda, Warangal declare that Changed my name from ABDUL MASOOD to ABDUL MASOOD MOHD.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

హెచ్ఎల్‌సీ సమావేశంలో పాల్గొన్న 'మార్నేని'

హనుమకొండ, అక్టోబర్ 15: హైదరాబాద్ నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం గ్రామీణ సహకార క్రెడిట్ సంస్థల పనితీరు, పురోగతిపై నిర్వహించిన మొదటి ఉన్నత స్థాయి (హెచ్ఎల్‌సీ) సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం. రఘునందన్‌రావుతో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు పాల్గొన్నారు. గ్రామీణ సహకార సంస్థల పనితీరు, టెస్కాబ్, నాబార్డ్, పాక్స్‌ల పనితీరు, డీసీసీబీల అభివృద్ధి ప్రణాళికలు, వడ్డీ లేని రుణాలు, రైతుల ఆధార్ వ్యాలిడేషన్, రైతు రుణమాఫీ-2024పై సమీక్షించారు. నాబార్డ్ నూతన చీఫ్ జనరల్ మేనేజర్ బీ ఉదయ్ భాస్కర్‌ను రవీందర్‌రావు శాలువాతో సన్మానించారు.

సమావేశంలో మార్నేని రవీందర్‌రావు

బీఆర్ఎస్ ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్‌గా మహేందర్

కొయ్యడ మహేందర్

వేలేరు, అక్టోబర్ 15: బీఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కో ఆర్డిన